క్లుప్తంగా

బెంగళూరులో ఉచిత కంప్యూటర్ శిక్షణ

ఒంగోలు సెంట్రల్: ఉన్నతి ఫౌండేషన్ ద్వారా యువతకు బెంగళూరులో కంప్యూటర్, ట్రాలీ కోర్సుల్లో ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఫౌండేషన్ అడ్మిషన్స్ కో ఆర్డినేటర్ హరిప్రసాద్ తెలిపారు. 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యార్హత కలిగిన 18 నుంచి 28 సంవత్సరాల వయసు గల విద్యార్థులు అర్హులని తెలిపారు. 35 రోజుల పాటు శిక్షణ ఉంటుందని, శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తారని చెప్పారు. పూర్తి వివరాలకు హరిప్రసాద్ (90004 87423)ను సంప్రదించాలని సూచించారు.

ఈనాడులో రాసినవన్నీ అవాస్తవాలే

● సీడీపీఓ ఇవాంజిలిన్


ఇవాంజిలిన్

మద్దిపాడు: ఐసీడీఎస్ మద్దిపాడు ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల్లో ఉన్న 286 అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందడం లేదని ఈ నెల 23వ తేదీ అంగన్వాడీల అవస్థలు శీర్షికతో ఈనాడు దినపత్రికలో ప్రచురితమైన వార్తలో పేర్కొన్న అంశాలన్నీ అవాస్తవాలేనని మద్దిపాడు ఐసీడీఎస్ సీడీపీఓ ఇవాంజిలిన్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారమైన కోడిగుడ్లు బాలామృతం, సంపూర్ణ పోషణ కిట్లు, ఈ పాస్ రేషన్ అన్నీ క్రమం తప్పకుండా అందిస్తున్నామన్నారు. కేవలం ప్రీస్కూల్ చిన్నారులకు రావాల్సిన కందిపప్పు ఆన్లైన్ సమస్య వలన కొన్నిచోట్ల రాలేదని, మిగిలిన అన్ని చోట్ల అన్ని పోషకాహారాలను సరైన సమయంలో పంపిణీ చేశామని సీడీపీఓ తెలిపారు. మంచినీరు కూడా కొనుగోలు చేయాల్సి వస్తుందని యూనియన్ నాయకులు మాట్లాడారని, కానీ మౌలిక వసతులతో కూడిన అద్దె భవనంలో ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాలకు ప్రాజెక్టు ద్వారా రూరల్లో రూ.2 వేలు, నగర పంచాయతీలలో రూ.6 వేలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాలు పూర్తిగా తెలుసుకోకుండా సంబంధిత అధికారి వివరణ కోరకుండా అవాస్తవాలు ప్రచురించడం తగదని ఆమె హితవు పలికారు.

వాసన్నతోనే ఒంగోలు అభివృద్ధి

● ఇందుర్తినగర్లో బాలినేని శ్రీకావ్య ఎన్నికల ప్రచారం


ఇందుర్తినగర్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బాలినేని శ్రీకావ్య

ఒంగోలు టౌన్: ఒంగోలు సమగ్రాభివృద్ధి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డితోనే సాధ్యమని ఆయన కోడలు బాలినేని శ్రీకావ్య అన్నారు. గురువారం స్థానిక ఇందుర్తినగర్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు. మహిళలు, అవ్వాతాతలను కలిసి బాలినేనిని ఆశీర్వదించమని అభ్యర్థించారు. సాయం కోసం బాలినేని వద్దకు వచ్చిన వాళ్లెవరైనా ఖాళీ చేతులతో తిరిగి వెళ్లిన దాఖలాలు లేవన్నారు. సొంత నిధులతో సైతం ఎంతో మంది నిరుపేదలకు ప్రతినెలా పింఛన్లు ఇస్తున్న మనసున్న నాయకుడు బాలినేని ఒక్కరేనని చెప్పారు. ఒంగోలుకు రిమ్స్, మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికి రూ.300 కోట్లు, రూ.231 కోట్లతో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు.. ఇలా ఎన్నో బాలినేని హయాంలో జరిగాయన్నారు. జగనన్న పాలనలో సంక్షేమ పథకం అందని ఇల్లు లేదన్నారు. ఇవన్నీ గుర్తించి వైఎస్సార్ సీపీని గెలిపించాలని శ్రీకావ్య కోరారు. కార్యక్రమంలో పీఎస్ కన్వీనర్ తేళ్ల అవినాష్, బూత్ కన్వీనర్ తేళ్ల జకరయ్య, బడుగు శోభాలత (బుజ్జి), బడుగు మాధవీలత, గంటా రమ్య, కూచిపూడి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్లో శ్రీప్రతిభ-శ్రీగురుదత్త విజయం


వెన్న జయచంద్రారెడ్డి


కండ్లగుంట పూజిత

ఒంగోలు: జేఈఈ మెయిన్స్లో తమ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు కైవసం చేసుకున్నట్లు శ్రీప్రతిభ-శ్రీగురుదత్త విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు తెలిపారు. వెన్న జయచంద్రారెడ్డి 535వ ర్యాంకు, కండ్లగుంట పూజిత 1,423 ర్యాంకుతో పాటు 6,640, 8,735, 10,669, 11,253, 15,454, 17,044 ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. నందికంటి వెంకట తరుణ్కృష్ణ 97.98, పుట్లూరి గోవర్ధన్ 97.3547, రావి మహేష్ చౌదరి 95.739, ఘట్టమనేని మోహితాసాయి 95.50, తోట అవినాష్నాయుడు 92.84, గుండారెడ్డి ప్రియాంక 93.23, వడ్లమూడి నందిని చౌదరి 91.47, పిచ్చల శ్రీనివాసులురెడ్డి 90.83, అనేకళ్ల శ్వేత 90.55 అత్యధిక పర్సంటైల్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కాలేజీ వైస్ చైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సీఈవో నల్లూరి జయప్రకాష్ నారాయణ అభినందించారు.

సంక్షేమ పథకాలతో సరికొత్త చరిత్ర

- జగనన్న గెలిస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయి
- ప్రతి ఇంటికి మేలు చేసిన నాయకుడు జగన్మోహన్రెడ్డి
- 6వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి


6వ డివిజన్లో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు టౌన్: దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయనన్నీ సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. నగరంలోని 6వ డివిజన్లో కృష్ణ మందిరం నుంచి గురువారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. మహిళలు, యువతీయువకులు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. నాడు చంద్రబాబు రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి వెళ్లిపోతే అదే ఖాళీ ఖజానాతో నవరత్నాలను అమలు చేసిన సమర్థుడు జగనన్నను మళ్లీ గెలిపించుకుంటే పేదల రాజ్యం వస్తుందని చెప్పారు. గత ఐదేళ్లుగా ప్రతి ఇంటికీ మేలు చేసిన విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకొని ఓట్లేయాలని కోరారు. నగరంలో గత ఐదేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. అనేక డివిజన్లలో మురుగునీటి సమస్యను పరిష్కరించడమే కాకుండా సీసీరోడ్లు వేసినట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే నగరంలో అండర్ డ్రైనేజీని నిర్మించి మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నగరంతో పాటుగా శివారు ప్రాంతాలు, గ్రామాల్లో ఒక్క గుడిసె కూడా లేకుండా పక్కా గృహాలను నిర్మించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రిజిస్ట్రేషన్ చేసి మరీ 25 వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారని, వారందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు కఠారి శంకర్, కార్పొరేటర్ చల్లా తిరుమలరావు, డివిజన్ అధ్యక్షుడు చింతలపూడి నాగబాబు, చల్లా శ్రీనివాసులు, బొమ్మినేని మురళి, కొఠారి రామచంద్రరావు, గుర్రం వెంకయ్య, పున్నారావు, మద్దులూరి సునిల్, హరినాథ్, వెంకటరావు, బాపట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉంటా.. ఆశీర్వదించండి


తక్కెళ్లపాడులో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

● ఎన్నికల ప్రచారంలో మంత్రి మేరుగు నాగార్జున

నాగులుప్పలపాడు: నమ్ముకున్న ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ప్రజలందరూ ఆశీర్వదించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి మేరుగు నాగార్జున కోరారు. గడపగడపకు నాగార్జున అన్న కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం నాగులుప్పలపాడు మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ తన ఎన్నికల హామీల్లో సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఏదైతే చెప్పాడో అవన్నీ నెరవేర్చి అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించారని కొనియాడారు. అందరికీ మంచి చేసిన నాయకుడి పాలన కోసం మళ్లీ మనందరం ఆశ్వీర్వదించాలని కోరారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగిరి మరోసారి జగన్ను సీఎంగా చూడాలని ప్రతి కార్యకర్త కోరుకుంటున్నారని తెలిపారు. అందుకు అనుగుణంగా అందరూ కృషి చేయాలన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండటానికి జగనన్న తనను పంపించారని, ఆయన బాటలోనే నడిచి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని మేరుగు నాగార్జున తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారు బాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, పోలినేని కోటేశ్వరరావు, కాకర్ల వెంకటేష్, రవి, యోహాను తదితరులు పాల్గొన్నారు.

చివరిరోజు 11 మంది నామినేషన్లు


వైఎస్సార్ సీపీ తరఫున నామినేషన్ వేస్తున్న మంత్రి మేరుగు తనయుడు శ్రీరామ్ చందన్నాగ్

చీమకుర్తి: నామినేషన్లకు చివరి రోజైన గురువారం సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో 11 మంది నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ తరఫున బీఎస్ విజయకుమార్ తన నామినేషన్ పత్రాలను ఆర్ఓ, జేసీ గోపాలకృష్ణకు అందించారు. వైఎస్సార్ సీపీ తరఫున మంత్రి మేరుగు నాగార్జున తనయుడు మేరుగు శ్రీరామ్ చందన్ నాగ్ తన నామినేషన్ పత్రాలను జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మద్దిపాడు మండల కన్వీనర్ మండవ అప్పారావుతో కలిసి ఆర్ఓకు అందించారు. టీడీపీ తరఫున బీఎస్ విజయకుమార్కు డమ్మీగా ఆయన సోదరుడు బొమ్మాజీ అనిల్ నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ తరఫున పాలపర్తి విజేష్ రాజ్, పాలపర్తి మనీషా నామినేషన్ వేశారు. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఇస్తర్ల శంకరయ్య, జాతీయ జనసేన పార్టీ తరఫున పంతగాని విజయ్బాబు, జైభీంరావు భారత్ పార్టీ తరఫున కాటుకూరి డేవిడ్ నామినేషన్లు వేశారు. ఇండిపెండెంట్లుగా ఎం.శరత్బాబు, కత్తి రత్నకుమారి, గోపాల్రావు నామినేషన్ పత్రాలను ఆర్ఓకు అందించారు.

మొత్తం 17 మంది అభ్యర్థులు

చీమకుర్తి: సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గం (ఎస్సీ)లో మొత్తం 17 మంది అభ్యర్థులు 35 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించినట్లు రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్. గోపాలకృష్ణ తెలిపారు. ఈ నెల 18న మొదలైన నామినేషన్ల ప్రక్రియ గురువారం సాయంత్రం 3 గంటలతో ముగిసింది. నామినేషన్లు సమర్పించిన అభ్యర్థుల వివరాలను ఆర్ఓ మీడియాకు విడుదల చేశారు. వైఎస్సార్ సీపీ తరఫున మేరుగు నాగార్జున 4 సెట్లు, ఆయన తనయుడు మేరుగు శ్రీరామ్ చందన్నాగ్ ఒక సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. టీడీపీ తరఫున బీఎస్ విజయకుమార్ 3 సెట్లు, ఆయన సోదరుడు బీ అనిల్ 2 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారు.

జనరల్ అబ్జర్వర్గా ఖజాన్ సింగ్

ఒంగోలు సబర్బన్: సార్వత్రిక ఎన్నికల ప్రకాశం, బాపట్ల జిల్లాల్లోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్గా ఖజాన్ సింగ్ను కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. ప్రకాశం జిల్లాలోని సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు బాపట్ల జిల్లాలోని అద్దంకి, పర్చూరు, రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్గా విధుల్లో ఉంటానని ఆయన చెప్పారు. చీరాలలోని ఐటీసీ గెస్ట్ హౌస్లో ఉంటానని, అభ్యర్థులు, పార్టీల ఏజెంట్లు, ప్రజలు తనను సంప్రదించవచ్చని అన్నారు.

వలంటీర్ల సేవలు మరువలేనివి


భాగ్యనగర్లో ప్రచారం చేస్తున్న బాలినేని శచీదేవి, కార్పొరేటర్ పసుపులేటి విజయలక్ష్మి, శ్రీనివాసులు

ఒంగోలు సబర్బన్: వలంటీర్ల సేవలు మరువలేనివని, వారి సేవలు మళ్లీ అందుబాటులోకి వస్తాయని, ఎవరూ అధైర్యపడవద్దని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి బాలినేని శచీదేవి భరోసా ఇచ్చారు. మహిళలతో మమేకం – స్త్రీ శక్తితో శచీదేవి కార్యక్రమంలో భాగంగా గురువారం ఒంగోలు నగరంలోని 20వ డివిజన్ భాగ్యనగర్ రెండు, మూడు లైన్లలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వలంటీర్ల పదవులకు రాజీనామాలు చేసిన పలువురు శచీదేవిని కలిశారు. వారికి ఆమె మనోధైర్యం కల్పించారు. చంద్రబాబునాయుడు వలంటీర్ల ఉసురుపోసుకున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయభేరి మోగిస్తుందన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్రెడ్డి రెండోసారి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం వలంటీర్ల నియామకం ఫైలుపైనే చేస్తానని కూడా ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. ఒంగోలు నగరంలో అభివృద్ధి శరవేగంగా జరిగిందన్నారు. ఇక సంక్షేమం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా వైఎస్సార్ సీపీ పథకాలు, అభివృద్ధిపై కరపత్రాలను శచీదేవి అందజేశారు. రానున్న ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుపై వేసి బాలినేని శ్రీనివాసరెడ్డిని, చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చేపట్టిన సంక్షేమం, అభివృద్ధికే తిరిగి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ పసుపులేటి విజయలక్ష్మి, శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు మోడుబోయిన సురేష్, పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ మేదరమిట్ల శంకరారెడ్డి, దూళిపాళ్ల ప్రసాదు, కో ఆప్షన్ మెంబర్ రషీద, ఆర్టీఓ ఏజెంట్ అంజిరెడ్డి, బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కమ్మపాలెం, తూర్పుక్రిస్టియన్పాలెంలో...

ఒంగోలు టౌన్: ఊరంతా ఒక్కటై బాలినేని శ్రీనివాస రెడ్డికి ఓట్లేసి గెలిపించుకుందామని బాలినేని శచీదేవి కోరారు. గురువారం నగరంలోని కమ్మపాలెం, తూర్పుక్రిస్టియన్పాలెంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ గత ఐదేళ్లుగా బాలినేని చేసిన అభివృద్ధి గురించి వివరించారు. ఎవరికి ఎలాంటి అవసరం వచ్చినా ముందూ వెనకా ఆలోచించకుండా సహాయం చేసే బాలినేనిని మళ్లీ గెలిపించుకుంటే పేదలకు మరింత న్యాయం జరుగుతుందన్నారు. ప్రజలే తన కుటుంబంగా భావిస్తూ పాతికేళ్లుగా ప్రజాజీవితంలో కొనసాగుతున్నారని చెప్పారు. కరోనా సమయంలో ప్రజలను ఆదుకున్న విషయాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో బాలినేని సోదరి రమణక్క, పార్టీ నాయకులు పత్రా బంగారం, డివిజన్ అధ్యక్షుడు విక్టర్ పాల్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు


సుబ్రహ్మణ్యంకు వైఎస్సార్ సీపీ కండువా వేస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు: బీజేపీ కొత్తపట్నం మండల అధ్యక్షుడు నాటారు సుబ్రహ్మణ్యం గురువారం స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. సుబ్రహ్మణ్యంకు వైఎస్సార్ సీపీ కండువా వేసి బాలినేని ఆహ్వానించారు. స్థానిక బాలినేని నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకురాలు జువ్వి కోటేశ్వరి, లీలాకుమారి, కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, వైఎస్సార్ సీపీ ఒంగోలు నియోజకవర్గ పరిశీలకుడు డాక్టర్ మాదాసు వెంకయ్య పాల్గొన్నారు. బీజేపీ-టీడీపీ పొత్తు అపవిత్ర కలయిక అని, ఈ పొత్తు పూర్తిగా బీజేపీ విధివిధానాలకు వ్యతిరేకమని సుబ్రహ్మణ్యం అన్నారు.


వైఎస్సార్ సీపీలో చేరుతున్న అంజయ్యను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

వైఎస్సార్ సీపీలో చేరిన కంకిపాటి అంజయ్య...

మాజీ కౌన్సిలర్ భర్త కంకిపాటి అంజయ్య గురువారం ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక 24వ డివిజన్లో బాలినేని రోడ్షోలో భాగంగా డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్చార్జి బాలిశెట్టి నాగేశ్వరరావు, వెంగమాంబ శ్రీను సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీలో చేరడం సొంతింటికి వచ్చినట్లుగా ఉందని అంజయ్య అన్నారు. బాలినేనిని గెలిపించుకోవడం ద్వారా మానవత్వాన్ని చాటుకుందామని పిలుపునిచ్చారు.